# పేదల సంక్షేమమే వైఎస్ జగన్ ధ్యేయం

- ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి
- కారెంపూడిలో గడప గడపకు మన ప్రభుత్వం


కారెంపూడిలో ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**కారెంపూడి:** ప్రజలందరి సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే) ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కారెంపూడిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం రాత్రి ప్రారంభించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పల్నాటి వీర్ల అంకాలమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంకాలమ్మ గుడి సెంటర్‌లో ఇంటింటికి వెళ్లి గడచిన నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరించారు. పిల్లల చదువుల దగ్గర నుంచి అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పథకాలు అందడంలో ఏమైనా ఇబ్బందులున్నాయా అని ఆరా తీశారు. అంకాలమ్మ గుడి సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వైపు నుంచి పోలేరమ్మ గుడి బజారు మీదగా బ్రహ్మనాయుడు మేడ ప్రాంతంలో ప్రభుత్వ విప్ పీఆర్కే పర్యటించారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని సంక్షేమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్నారని పీఆర్కే వివరించారు. చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి రమావతు ప్రమీలాబాయితేజానాయక్, పల్నాడు జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, జెడ్పీటీసీ షేక్ షఫీ, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, పాతూరి రామిరెడ్డి, ఉప సర్పంచి సూరె అంకారావు, ఎంపీటీసీలు బొమ్మిన సావిత్రి, షేక్ ఆరీఫ్, లింగయ్య, పలిశెట్టి కోటేశ్వరరావు, కిల్లా కాశి, చింతల శ్రీనివాసరావు, పలిశెట్టి ఆంజనేయులు, బొమ్మిన హనుమయ్య, కోరె సత్యం, ట్రస్టు బోర్డు చైర్మన్ చల్లా ప్రసాద్, పాతూరి రామిరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, అంతరగడ్డ ఏసోబు, కరాలపాటి సుబ్బారావు, గుండా శ్రీనివాసరావు, చీతిరాల కోటేశ్వరరావు, పి.అమరలింగేశ్వరరావు, కామెర పిచ్చెయ్య, కొత్తా బ్రహ్మేశ్వరరావు, మిరియాల పాపారావు, ఆశం విజయభాస్కరరెడ్డి, బత్తుల బైరాగివర్మ, బజాజ్ మీరా పాల్గొన్నారు.

# టెన్త్‌లో ఆదర్శం.. శిక్షణ స్ఫూర్తిదాయకం


దాచేపల్లి మోడల్ పాఠశాల భవనం

- జిల్లాలోని మోడల్ పాఠశాలల్లో 72 శాతం ఉత్తీర్ణత
- ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం
- జూన్ 6వ తేదీ వరకు అవకాశం

**సత్తెనపల్లి:** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్య అందించేందుకు ప్రభుత్వం ఆదర్శ(మోడల్) పాఠశాలలను ప్రారంభించింది. విద్యార్థుల ఉక్కు సంకల్పం, ఉపాధ్యాయుల అంకితభావంతో ఈ పాఠశాలలు సరి కొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నాయి. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో జిల్లాలోని 14 మోడల్ పాఠశాలల్లో 1,152 మంది పరీక్ష రాయగా 831 మంది ఉత్తీర్ణులయ్యారు. 72 శాతం ఆదర్శ పాఠశాలలు ఫలితాలను సాధించింది.

**అన్ని వసతులతో..**
జిల్లా వ్యాప్తంగా 14 ఆదర్శ పాఠశాలలున్నాయి. విశాలమైన తరగతి గదులు, సౌకర్యాలతో కూడిన వసతులు, కంప్యూటర్ గది, గ్రంథాలయం, ప్రత్యేక తరగతులు, పచ్చని చెట్లతో ఆహ్లాదకర వాతావరణం. విద్యార్థి అభిరుచికి అనుగుణమైన శిక్షణ ఇలా అన్నింటిలో వైవిధ్యం చాటుకుంటున్నాయి. ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలలో సుమారు 20 మంది ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ, తల్లిదండ్రులతో ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసి వారిలో స్ఫూర్తిని రగిలించడంతో విద్యార్థులు చక్కగా రాణిస్తున్నారు.

**ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం...**
ప్రభుత్వం ఆదేశాల మేరకు పదో తరగతి పూర్తయిన విద్యార్థులు ఈనెల 22వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో పది పూర్తి అయిన విద్యార్థులకు ఎక్కువగా అవకాశం. సీట్లు మిగిలిపోతే ఆ తర్వాత వరుసలో ఉన్న విద్యార్థులకు అవకాశం కల్పించనున్నారు. 6వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 25వ తేదీ గడువు ముగిసింది. ప్రవేశ పరీక్ష జూన్ 11వ తేదీన నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఎంపిక మెరిట్‌తో పాటు రోస్టర్ పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాలోని మోడల్ పాఠశాలల్లో టెన్త్ ఫలితాలు ఇలా...

| మోడల్ పాఠశాల | టెన్త్ విద్యార్థులు | ఉత్తీర్ణులు | ఉత్తీర్ణత శాతం |
|---|---|---|---|
| ఈపూరు | 80 | 64 | 80 |
| బొల్లాపల్లి | 62 | 38 | 61 |
| వినుకొండ | 92 | 86 | 93 |
| చిరుమామిళ్ళ | 80 | 69 | 86 |
| దాచేపల్లి | 89 | 72 | 81 |
| దేవవరం | 81 | 56 | 69 |
| దుర్గి | 94 | 72 | 77 |
| గురజాల | 86 | 48 | 56 |
| జెడ్డపాలెం(గోలి) | 58 | 23 | 40 |
| కారంపూడి | 94 | 65 | 69 |
| క్రోసూరు | 80 | 69 | 86 |
| నూజండ్ల | 85 | 50 | 59 |
| వెల్దుర్తి | 83 | 54 | 65 |
| విప్పర్లరెడ్డిపాలెం | 65 | 88 | 74 |
| మొత్తం | 1,152 | 831 | 72 |

**ఉత్తమ ఫలితాలసాధనకు కృషి**
మోడల్ పాఠశాలలో ఉత్తమ ఫలితాల సాధనకు కలిసి కట్టుగా కృషి చేస్తున్నాం. అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయుల సమష్టి కృషి వల్ల ఉత్తమ ఫలితాలు సాధ్యమౌ తున్నాయి. ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను చక్కగా చదివి అర్థం చేసుకొని పరీక్షల్లో రాసి ఉత్తీర్ణత సాధిస్తున్నారు.
-పాదిలి నరసింహారావు, సూపరింటిండెంట్, మోడల్ పాఠశాలలు, పల్నాడు

## ఘనంగా పెద్దింటమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు


పూర్ణాహుతిలో పాల్గొన్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తదితరులు

**అమరావతి:** ప్రసిద్ధ శైవక్షేత్రమైన అమరావతిలోని గ్రామ దేవత పెద్దింటమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి కుంకుమార్చనలు ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు శ్రీలక్ష్మీగణపతి హోమం, శక్తిదుర్గా చండీహోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో శాసనసభ్యుడు నంబూరు శంకరరావు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే శంకరరావు ఆశీర్వచనంతో పాటు శేషవస్త్రాన్ని అందజేశారు. ఉదయం 11 గంటల నుంచి దేవాలయానికి వచ్చిన భక్తులందరికీ అన్నసంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు నిమ్మా విజయసాగర బాబు పాల్గొన్నారు.

## ఎస్‌బీఐ పథకాలపై రైతులకు అవగాహన

**ఎర్రబాలెం(క్రోసూరు):** మండలంలోని ఎర్రబాలెంలో గురువారం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులతో రైతులకు తమ బ్యాంకు నిర్వహిస్తున్న పలు రకాల రైతు పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రంగా విగ్రహ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బ్యాంకు రీజనల్ మేనేజర్ రామ్ కుమార్, గౌరవ అతిథులుగా సేల్స్ మేనేజర్ బాలాజీ, సీఎం క్రెడిట్ అధికారి రాము, వెలుగు ఏపీఎం సలీం పాల్గొన్నారు. కార్యక్రమానికి బ్యాంకు మేనేజరు రామిరెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం వెలది అప్పారావు, కోటేశ్వరరావు, గల్లాగురుపాదం, నీరుకొండశ్రీనివాసరావులను సత్కరించారు.

## 'ఫ్యామిలీ డాక్టర్'తో ప్రజల వద్దకు వైద్యం


గోరంట్ల గ్రామంలో ఇంటి వద్ద వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సాయి తేజారెడ్డి

**సత్తెనపల్లి:** ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా సత్తెనపల్లి మండలం గోరంట్లలో డాక్టర్ సాయి తేజారెడ్డి గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 209 మందికి పరీక్షలు చేశారు. దీర్ఘకాలిక వ్యాధుల తో బాధపడుతూ నడవలేని వారి ఇళ్లకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య బోధనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఎలిజబెత్, ఏఎన్‌ఎంలు వై.పాప,జె.సరళకుమారి, హెల్త్ అసిస్టెంట్ జె.బాబు, డీఈఓ ఇజ్రాయిల్ పాల్గొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా సత్తెనపల్లి మండలం భట్లూరు గ్రామంలో ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి యు.శ్రీలక్ష్మి కవిత పరీక్షలు నిర్వహించారు. మొత్తం 290 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ కె.ధనలక్ష్మి, ఏఎన్ఎం కె.రోశమ్మ, హెల్త్ అసిస్టెంట్ నరసింహారావు, డీఈఓ సుధాకర్ పాల్గొన్నారు.

## కల్యాణం... కమనీయం



**పెదకూరపాడు:** పెదకూరపాడులోని కన్యకంబాదేవీ ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం తెల్లవారుజాము నుంచి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భూదేవీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి కల్యాణం కనులపండవగా జరిగింది. స్వామి వారి కల్యాణ మహోత్సవం తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## క్లుప్తంగా

### అమృత్ సరోవర్ చెరువుల పరిశీలన



**విజయపురిసౌత్:** మాచర్ల మండలం నాగులవరం పంచాయితీ పరిధిలోని సుబ్బారెడ్డిపాలెం, నాగులవరం గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన అమృత్ సరోవర్ చెరువు పనులను ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో మాచర్ల ఎంపీడీఓ కోటేశ్వరావు, డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ సురేంద్రకుమార్, పంచాయతీరాజ్ ఏఈ సురేంద్ర, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకం దారుల యూనియన్ చైర్మన్ బూడిద సైదులు, పెరుమాళ్ల వెంకట్రామయ్య, సర్పంచి గోగిరెడ్డి వెంకటరావమ్మ వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, జేఈ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు.

### కల్యాణ కానుక అందజేత



**పిడుగురాళ్ల:** మండలంలోని జూలకల్లు గ్రామంలో చింతలపూడి చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం పెళ్లికానుకను అందజేశారు. ఈ సందర్భంగా చింతలపూడి చారిట్రబుల్ ట్రస్టు సభ్యులు డాక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ జూలకల్లు లోని షేక్ హసీనా, సైదావలి కుమార్తె మాబుకు పట్టు చీర, ఉంగరం, సారెను అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి చారిట్రబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు పంపిణీ



**రెంటచింతల:** మేజర్ గ్రామ పంచాయితీ రెంటచింతలలో పని చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి రెండు జతల సమ దుస్తులు, సబ్బులు, బెల్లం, కొబ్బరినూనె పంపిణీ చేశారు. సర్పంచి పూజల పుష్పావతి రామయ్య, కార్యదర్శి జి.అనంత కోటేశ్వరరావు గురువారం అందజేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య సిబ్బంది పాత్ర ఎంతో కీలకమన్నారు. గ్రామస్తులందరూ పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు పూజల రామయ్య పాల్గొన్నారు.

### గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**గురజాల:** గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. సీఐ కె.ప్రభాకర్ తెలిపిన వివరాలు.. స్థానిక అనిగ్రేస్ వృద్ధాశ్రమం సమీపంలో గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు సమాచారం రాగా ఘటనా స్థలాన్ని పరిశీలించినట్లు చెప్పారు. మృతుడు గళ్ల టీ షర్టు తో 50 సంవత్సరాలు వయసు ఉంటుందని, తెల్లగడ్డం ఉందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం గురజాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు తెలిపారు.

### తాగునీటి ట్యాంక్ ప్రారంభం

**నకరికల్లు:** గ్రామస్తులకు, వాహనదారులకు, ప్రయాణికులకు వేసవిలో దాహార్తిని తీర్చేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేయడం అభినందనీయమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి పేర్కొన్నారు. నకరికల్లు పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక అద్దంకి–నార్కట్‌పల్లి రాష్ట్ర రహదారి పక్కన నిర్మించిన తాగునీటి ట్యాంకును గురువారం ప్రారంభించారు. అనంతరం మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డిని, కార్యదర్శి అరుణప్రియను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, పరసా సాంబయ్య, షేక్ సలీల్, శాగం చంద్రశేఖర్ రెడ్డి, మార్నెళ్ల శ్రీనివాసరావు, సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి ముజావర్ జాన్‌అహ్మద్ పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీతోనే గ్రామాల అభివృద్ధి


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వీరభద్రునిరామిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి

**పిడుగురాళ్ల:** వైఎస్సార్ సీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వీరభద్రునిరామిరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని కోనంకి గ్రామంలో డొంక రోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ కోనంకి గ్రామంలోని రైతులు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి డొంక రోడ్డు గురించి విన్నవించడంతో వెంటనే ఈ డొంక రోడ్డు పనులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పథంలోకి తీసుకొని పోయే ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీనేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీసీ నాయకులు శెట్టిపల్లి పూర్ణ, అనపరెడ్డి హనిమిరెడ్డి, నందిపాటి పుల్లారెడ్డి, అనపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గాదె తిరుపతి రెడ్డి, ఈదా సుబ్బారెడ్డి,కుందురి పెద్ద నర్సిరెడ్డి, చిన్న నర్సిరెడ్డి, నందిపాటి చిన్న అంజిరెడ్డి, అనంత సాంబశివరావు, ఇర్ల శ్రీను, ఇర్ల వెంకయ్య, బోనం రమణారెడ్డి, బోనం పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన


ఉపాధి హామీ పనులపు పరిశీలిస్తున్న సీఐటీయూ నాయకులు

**పిడుగురాళ్ల:** మండలంలోని బెన్నాయిపాలెంలో ఉపాధి హామీ పనులను సీఐటీయూ నాయకులు గురువారం పరిశీలించారు. మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేషనల్ మోబైల్ మానిటరింగ్ సిస్టం రద్దు చేయాలని, మేట్ల వ్యవస్థను కాపాడాలని, పని ప్రదేశంలో మంచినీళ్లు, మజ్జిగ వంటి సౌకర్యం కల్పించాలన్నారు. పని అయిపోయిన వెంటనే కొలతలు వేయాలని సూచించారు. కొలతల ప్రకారం ప్లే స్లిప్పులను, ఉపాధి హామీ కూలీలకు జీవిత భీమా కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు అవుల ఏడుకొండలు, గండికోట వెంకటేశ్వర్లు, ఎస్ శ్రీను, లావణ్య, శకుంతల, ప్రభావతి, రామాంజలి, అంజనేయులు, నాగరాజు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు వలంటీర్లు


వలంటీర్లను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు

**గురజాల:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు వలంటీర్లు అని నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి అన్నారు. స్థానిక పల్నాడు కన్వెక్షన్ హాల్‌లో జంగమహేశ్వరపురం సచివాలయం పరిధిలోని వలంటీర్లుకు వందనం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు పార్టీలకతీతంగా, కులమతాలకతీతంగా అందుతున్నాయంటే వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వలంటీర్ల ప్రతిభను బట్టి ప్రతి ఏడాది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారిని సత్కరించే విధగా అవకాశం కల్పించారన్నారు. సేవా మిత్ర, సేవా వజ్రా, సేవా రత్న పేరుతో సత్కరించే అవకాశం కల్పించారన్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ గబ్రూ నాయక్ , వైస్ చైర్ పర్సన్లు షేక్ బడేజానీ, మన్నెం కన్యాకుమారి ప్రసాద్, కౌన్సిలర్లు సుబ్బారెడ్డి,షేక్ నాగులుమీరా, నగర పంచాయతీ కమిషనర్ అన్నదాత శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వేసవిలో చల్లటి మజ్జిగ ఆరోగ్యానికి మేలు


మజ్జిగను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు

**పిడుగురాళ్ల:** వేసవిలో చల్లటి మజ్జిగతో ఆరోగ్యానికి మేలు అని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని భగవాన్ శ్రీ సత్య సాయి మందిరం రి ఆధ్వర్యంలో గ్లోబల్ సి ఫుడ్ అలయన్స్ సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి చోటా మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, 28వ వార్డు కౌన్సిలర్ సైదావలి, కత్తెరప్ప రాంగోపాల్‌రెడ్డి, కట్టమూరి శంకర్‌రావు, సత్యసాయిబాబు భక్తులు పాల్గొన్నారు.

## విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు


విత్తన దుకాణాలలో స్టాక్ రిజిస్టర్స్ తనిఖీ చేస్తున్న ఏఓ సుగుణాబేగం

**అచ్చంపేట:** విత్తన, ఎరువుల దుకాణా డీలర్లు ఎమ్మార్పీకి మించి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏఓ షేక్ సుగుణాబేగం హెచ్చరించారు. స్థానిక విత్తన, ఎరువుల దుకాణాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. ప్రతి దుకాణంలో తప్పనిసరిగా స్టాక్ బోర్డు, ధరల పట్టిక ఉంచాలన్నారు. కృత్రిమ డిమాండ్ సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని చెప్పారు. ప్రతి సీడ్స్‌కు సంబంధించి కంపెనీల నుంచి ప్రిన్సిపల్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. ఏరోజుకు ఆ రోజు ఫాం డి రూపంలో స్టాక్ రిపోర్టులను ఇవ్వాలన్నారు. స్టాక్ రిజిస్ట్రార్, బీసీలు, అమ్మకానికి సిద్ధంగా ఉంచిన విత్తనాలు, ఎరువులు పరిశీలించారు. రైతులు లైసెన్సులున్న డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, అధిక ధరలకు విక్రయించే వారి సమాచారాన్ని ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, పిల్లి పెసర, జనుము విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

**విత్తనాల దుకాణాలు తనిఖీ**
**క్రోసూరు:** విత్తనాల షాపులను వ్యవసాయధికారులు ఏడీఏ వి.హనుమంతరావు, ఏఓ వేణుగోపాల్ గురువారం తనిఖీ చేశారు. విత్తన డీలర్లు సదరు విత్తనాల రకాలు, నిల్వలు, ధరలను సూచించే బోర్డు అందరికీ కనబడే విధంగా పెట్టాలన్నారు. రోజువారీ విక్రయాలు, కొనుగోళ్ల వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. డీలర్లు విత్తనాలను అధిక ధరలకు విక్రయించటం, కృత్రిమ కొరత సృష్టించటం చేయరాదన్నారు. కొనుగోలు చేసినపుడు బిల్లులు తీసుకోవాలని, వివరాలు సరిచూసుకోవాలన్నారు.



## అకాల వర్షం..


చాగంటివారిపాలెం సమీపంలో గాలులకు విరిగి అడ్డంగా పడిన చెట్లు


ముప్పాళ్ల సమీపంలో విరిగిపడిన విద్యుత్ స్తంభాలు


సత్తెనపల్లి- నరసరావుపేట రహదారిపై నిలిచిపోయిన వాహనాలు

ఆకాశం మేఘావృతంతో పాటుగా భారీ ఈదురుగాలులకు మండలంలోని పలు చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. ఎండ వేడిమి నుంచి కొద్దిసేపు ఉపశమనం లభించినప్పటికీ ఈదురు గాలుల బీభత్సంతో ప్రజలు అవస్థలు పడ్డారు. సత్తెనపల్లి– నరసరావుపేట ప్రధాన రహదారిపై చాగంటివారిపాలెం, మాదల, గోళ్లపాడు, ఇరుకుపాలెం గ్రామాల వద్ద రహదారి పక్కనే ఉన్న పెద్దపెద్ద చెట్లు విరిగిపడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మాదల సమీపంలో హోర్డింగ్‌లు వంగిపోయాయి. ముప్పాళ్లలోని కాలువ సమీపంలో దుకాణం ఈదురుగాలులకు తిర గపడటంతో కొంత ఆస్తి నష్టం వాటిల్లింది. రహదారిపై అడ్డుగా ఉన్న చెట్లను పోలీసులు స్థానికుల సాయంతో క్రేన్‌తో తొలగించి రాకపోకలు పునరుద్ధరించారు. పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మతులు చేపట్టి సరఫరాను పునరుద్ధరించే చర్యలు చేపట్టారు. -ముప్పాళ్ల